క్లుప్తంగా

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు



ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న భాషా పండిత సంఘం సభ్యులు

రంపచోడవరం : గిరిజన సంక్షేమ శాఖ భాషా పండిత, వ్యాయామ ఉపాధ్యాయుల ఉద్యోగ ఉన్నతీకరణ చేసినందుకు ఆయా సంఘ సభ్యులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

హక్కులు, చట్టాలపై అవగాహన



విద్యార్థినులతో జిల్లా వినియోగదారుల సంఘం సమాఖ్య అధ్యక్షుడు చిట్టిబాబు

జి.మాడుగుల: మండల కేంద్రంలోని కేజీబీవీలో గురువారం జరిగిన కార్యక్రమంలో వినియోగదారుల హక్కులు, చట్టాలపై విద్యార్థినులకు వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు బి.చిట్టిబాబు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 24న నిర్వహించనున్న వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరా రు. ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినులచే కన్స్యూమర్ క్లబ్‌లను ఏర్పాటుచేశారు. బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ-కామర్స్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించినట్టు ఆయన తెలిపారు. క్లబ్ ఇన్‌చార్జీలు ప్రసాదరావు, దొరబాబు, చిట్టిబాబు, సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, కొండబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి సాయం



వితరణ అందిస్తున్న ఎండీయూ ఆపరేటర్లు

ఎటపాక: గన్నవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఎం.డీ.యూ ఆపరేటర్లు గురువారం వితరణ అందజేశారు. బాధితుడు భూషణం కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, రమేష్, మండల అధ్యక్షుడు రామారావు, నరేష్, చంద్రయ్య, అనిల్‌కుమార్, నాగేంద్రబాబు, రమేష్, శ్రీరామ్, చందు ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

హుకుంపేట: స్థానిక బెతెస్థ ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. క్రీస్తు జీవనాన్ని అనుసరించాలని బోధించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చీరలు, దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. చిన్నారుల శాంతాక్లాజ్ వేషధారణ ఆకట్టుకుంది. దైవసేవకులు ఎస్తేరురాణి, ఇస్సాకు, శ్రీకాంత్, తబీజా, పుష్ప పాల్గొన్నారు.

పర్యావరణ హితం సేంద్రియ వ్యవసాయం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి: పర్యావరణ హితం.. సేంద్రియ వ్యవసాయం అని మండల వ్యవసాయాధికారి రమేష్ నాయుడు అన్నారు. స్థానిక ఏకలవ్య పాఠశాలలో గురువారం విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను వివరించే వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రపంచంగా ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అనుసరిస్తున్నారన్నారు. ప్రకృతిలో లభించే ఆకులు, చెట్ల బెరడలు, తదితర వాటితో పంటలకు కావాల్సిన క్రిమిసంహారక మందులు, తెగుళ్ల నివారణ ద్రావణాలను, ఎరువులను తయారు చేసుకోవచ్చన్నారు. పశువుల ఎరువుల ఆవశ్యకతను శోధాహరణగా వివరించారు.ప్రిన్స్‌పాల్ ఎం.వి.కృష్ణారావు,అధ్యాపకులు పాల్గొన్నారు.



మోదకొండమ్మతల్లికి పూజలు చేస్తున్న వైఎస్సార్‌టీఎఫ్ నేత సింహాద్రి, సుహాసిని దంపతులు



అరకులోయలో చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు రామదాసు, రఘునాథ్ తదితరులు



అరకులోయ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు అందజేస్తున్న అధికారి అశ్వత్థామ



చింతూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు, గ్రామస్తులు



కూనవరంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

- ఘనంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు
- తరలివచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు

సాక్షి, పాడేరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అల్లూరి జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా గురువారం జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు తరలివచ్చారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని, మరలా ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనులకు చీరలు, దుస్తులు, రగ్గులు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు. కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. పండగలా జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగనన్న అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా పారదర్శకంగా అందజేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా ఏజెన్సీలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. పాడేరు మోదకొండమ్మతల్లి ఆలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరిట వైఎస్సార్‌టీఎఫ్ నేత కోడా సింహాద్రి, సుహాసిని దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే పలు ప్రార్థనమందిరాలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అరకులోయ రూరల్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. నాయకులు రామదాసు, రఘునాథ్, లక్ష్మీ, గాసి, రామారావు, సన్యాసి, గురుమూర్తి పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండల కేంద్రంతో పాటు గసభ పంచాయతీ కంగరుసాల గ్రామాల్లో జరిగిన వేడుకలో నాయకులు చిన్నారావు, అశోక్‌కుమార్, గురునాయుడు, ధర్మనాయుడు, నాగేశ్వరరావు, రాంప్రసాద్, నిర్మల, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో జరిగిన వేడుకలో పార్టీ మండల కన్వీనర్ రామన్నదొర, సర్పంచ్ బొజ్జయ్య, ఎంపీటీసీ లక్ష్మి, అన్నవరం బోర్డు మెంబర్ పూజ, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణ, నేతలు సింహాద్రి, రమేష్‌బాబు, అనంద్, తమన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకలో పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ బాబు, సర్పంచ్ జాకబ్, కో-ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, జేసీఎస్ కన్వీనర్ అనిల్ ప్రసాద్ (బాబీ), కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, వైస్ సర్పంచ్ వీరబాబు, యూత్ సభ్యులు విక్టర్ బన్ను, సురేష్, కిషోర్ పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకలో ఎస్టీ కమీషన్ సభ్యుడు మురళి, ఎంపీపీ అమల, సొసైటీ ఛైర్మన్ విజయ్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బలక్ష్మి, సత్యకుమారి, నాయకులు కృష్ణ, విప్లవ్‌కుమార్, రాంప్రసాద్, సాయిబాబు, జిక్రియా, ప్రసన్న, ప్రవీణ్, మహేష్, రాజు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మేరుకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, ఎంపీటీసీ అనంత లక్ష్మి, కన్వీనర్ కోటేశ్వరావు, సర్పంచ్ అభిరామ్, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జా బాబు, మహిళా ఉపాధ్యక్షురాలు సునీత, భరతమూర్తి, మోహన్‌రావు, పాపారావు, దివాకర్, హరనాథ్, వెంకన్న, పూర్ణ, సత్యనారాయణ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లిలో జరిగిన వేడుకలో పార్టీ మండల కన్వీనర్ సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, సర్పంచ్‌లు రామారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, ఎస్సీ.ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు చిక్కాల బాలు, నాయకులు మురళి, ఉమ, వెంగళరావు, రాజు, గౌతమ్, నరేష్, జయరాజ్ , సాయి, శ్రీను, కన్నారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ అనందరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి సర్పంచ్ బాలురెడ్డి, కన్వీనర్ కనకరాజు, ఈవోపీఆర్డీ శివకుమార్, డీటీ సుధాకరరావు, ఎస్‌బిఐ మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

ఎటపాక: పురుషోత్తపట్టణంలో జరిగిన వేడుకలో ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, రేవతి, నాయకులు జయచంద్రారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, నేతలు మహేష్, ఉప సర్పంచ్ రాఘవరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో జరిగిన వేడుకలో సర్పంచ్ సీత, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీను, రాజా, వైస్ సర్పంచ్ సుజాత, నేతలు పార్వతి, రమాదేవి, శ్రీదేవి, త్రిమూర్తులు, రహీమ్, రాజా పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన వేడుకలో ఎంపీపీ మురళి, నాయకులు బాజ్జీ, సత్యనారాయణ, మురళి, పెద్దబ్బు, వెంకటేశ్వరరావు, బండారు పెద్ద తదితరులు పాల్గొన్నారు.



దుంబ్రిగుడ మండలం గసభ పంచాయతీ కంగరసోలలో గ్రామస్తులకు దుస్తులు, చీరలు, చిన్నారులకు మిఠాయిలు అందజేస్తున్న నాయకుడు చిన్నారావు తదితరులు



రేఖపల్లిలో కేక్ కట్ చేస్తున్న నేతలు



ఇందుకూరుపేటలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు, గ్రామస్తులు



మారేడుమిల్లిలో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



దుంబ్రిగుడలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేస్తున్న నాయకురాలు నిర్మల



రంపచోడవరంలోని వేడుకలో పాల్గొన్న పార్టీ నాయకులు



వై.రామవరంలోని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ నేతలు, గ్రామస్తులు



గంగవరంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రామకృష్ణ, జెడ్పీటీసీ బేబీరత్నం, నేతలు



పురుషోత్తపట్టణంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మోతుగూడెంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు, గ్రామస్తులు

సీఎం జగన్‌కు సాదర స్వాగతం



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

సాక్షి,పాడేరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చింతపల్లిలో ప్రజాప్రతినిధులు,అధికారులు, అన్ని వర్గాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. పుట్టినరోజున రావడంతో అన్నివర్గాల ప్రజలు సంబరపడ్డారు. చౌడపల్లిలో హెలికాప్టర్ దిగిన సీఎంకు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుహిన్ సిన్హా, పాడేరు, రంపచోడవరం ఐటీడీఏ పీవోలు అభిషేక్, సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు, అరకులోయ, రంపచోడవరం ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, ఎమ్మెల్సీలు డాక్టర్ కుంభా రవిబాబు, అనంతబాబు, వరుదు కల్యాణి, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, మాజీ మంత్రులు మత్స్యరాస బాలరాజు, పసుపులేటి బాలరాజు, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎస్టీ కమిషన్ సభ్యులు, రామలక్ష్మి, జంపరంగి లిల్లీ, మత్స్యరాస విశ్వేశ్వరరాజు, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి,పార్టీ నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్‌ను చూసేందుకు జనం తెల్లవారుజాము నుంచే చింతపల్లికి తండోపతండాలుగా తరలివచ్చారు.



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ మాధవి, శివప్రసాద్ దంపతులు







సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న పాడేరు, అరకు, రంపచోడవరం ఎమ్మెల్యేలు కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి








సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా, చింతపల్లి ఏఎస్పీ ప్రశాంత్ కిషోర్, పాడేరు, రంపచోడవరం ఐటీడీఏ పీవోలు అభిషేక్, సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్




సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్బ నర్సింగరావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, మాజీ మంత్రి బాలరాజు

వరి కుప్ప దగ్ధం

చింతపల్లిరూరల్: చౌడుపల్లి పంచాయతీ బయలుకించంగి గ్రామంలో గురువారం జరిగిన సంఘటనలో ప్రమాదవశాత్తు వరి కుప్ప దగ్ధమైంది. చౌడుపల్లి సర్పంచ్ లలిత, గ్రామస్తులు అందించిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన చిన్నాలు దొర తన పొలంలో నూర్పుకి సిద్ధంగా ఉన్న వరిని కుప్పలు వేశారు. వరి కుప్ప పూర్తిగా దగ్ధమైనట్టు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.36వేల వరకు నష్టం జరిగిందని రైతు వాపోయాడు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేనట్టు చెప్పారు. పంట నష్టపోయిన తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

హుకుంపేట: మండల కేంద్రంలో జనవరి 14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న తుమ్మరమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకొని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్ పాంగి అనీల్ చెప్పారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్‌లను పంపిణీ చేశారు. టోర్నీలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతిగా రూ.5వేలు, ట్రోఫీ అందజేయనున్నట్టు చెప్పారు. గణేష్, గౌతమ్, సాయి, కామేష్, విఘ్నేష్, రామయ్య, కొండబాబు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వై.రామవరం: వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈవోపీఆర్డీ శివకుమార్ ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సర్పంచ్ బాలురెడ్డి తదితరులు కేంద్ర ప్రభుత్వం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.